PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

బుధవారం 07-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :127 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్

# 25 ఏళ్ల నాయకత్వం..

## మోదీకి అభినందనలు తెలుపుతూ క్యాబినెట్ తీర్మానం

- మోదీకి 25 ఏళ్ల నాయకత్వంపై కేంద్ర క్యాబినెట్ అభినందనలు.
- గుజరాత్ సీఎంగా మూడుసార్లు, ప్రధానిగా మూడు ఎన్నికల్లో విజయాలు.
- 'దేశమే ప్రథమం.. పౌరుడే తొలి ప్రాధాన్యం' సూత్రంతో పాలన.
- మహిళలు, రైతులు, యువతకు అవకాశాల విస్తరణ.
- మూలధన వ్యయం రూ.12 లక్షల కోట్లకు పెంపు.
- హైవేలు, రైల్వేల అభివృద్ధికి వేగం.
- డిజిటల్ సేవల్లో విప్లవాత్మక మార్పులు.
- సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్, ఆపరేషన్ సిందూర్‌తో భద్రతకు ప్రాధాన్యం.
- 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యం.



2లో

ఇంటర్నెట్ డెస్క్: ప్రభుత్వ అధినేతగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీకి కేంద్ర క్యాబినెట్ అభినందనలు తెలిపింది. గుజరాత్ సీఎంగా వరుసగా మూడుసార్లు సేవలందించిన ఆయన.. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసింది. 'దేశమే ప్రథమం.. పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని తెలిపింది. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది.

# వైమానిక దళం కొత్త చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- వైమానిక దళం కొత్త చీఫ్‌గా అశుతోష్ దీక్షిత్ నియామకం.
- ప్రస్తుత చీఫ్ అమర్‌ప్రీత్ సింగ్ అక్టోబర్ 31న పదవీ విరమణ.
- అదే రోజు అశుతోష్ బాధ్యతలు స్వీకరణ.
- 2028 డిసెంబర్ 31 వరకు చీఫ్‌గా కొనసాగింపు.
- 1986లో వాయుసేనలో చేరిన అశుతోష్.



2లో

# న్యాయస్థానాలు 'ఎన్నికల'ను పక్కనపెట్టిన వేళ!



2లో

ఎన్నికల నిర్వహణపై ఈసీ కి విశేష అధికారాలు ఉన్నప్పటికీ.. నిబంధనల ఉల్లంఘన, అక్రమాలు జరిగినప్పుడు న్యాయస్థానాలు జోక్యం చేసుకునే వీలుంది. ఇందుకు సంబంధించి లోక్‌సభ/అసెంబ్లీ ఎన్నికలను రద్దు చేసిన/స్టే విధించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తైన తర్వాత మాత్రమే వాటి ఫలితాలను సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో సవాలు చేసే వీలుంది. సంబంధిత వ్యక్తులు 'ఎన్నికల పిటిషన్' తోనే న్యాయస్థానాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329 ప్రకారం.. ఒకసారి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత, నిర్వహణ విషయంలో కోర్టులు జోక్యం చేసుకోలేవు.

# ఖరీఫ్ ఎరువుల పంపిణీ విజయవంతం, పకడ్బందీగా ఎరువుల సరఫరా -- మంత్రి తుమ్మల



- ఖరీఫ్‌లో రాష్ట్ర యాప్ ద్వారా 33.39 లక్షల మంది రైతులకు 128.18 లక్షల యూరియా
- బస్తాలు, కేంద్ర యాప్ ద్వారా 37.48 లక్షల మంది రైతులకు 104.99 లక్షల అన్ని రకాల ఎరువుల బస్తాల పంపిణీ
- రైతులకు ఇబ్బందులు రావొద్దని ముందుగానే ఎరువుల అడ్వాన్స్ పొజిషనింగ్.. షిప్‌యార్డుల్లో ప్రత్యేక అధికారుల నియామకం
- ఫార్మర్స్ రిజిస్ట్రీలో తెలంగాణ ముందంజ.. భవిష్యత్‌లో అన్ని పథకాలకు డిజిటల్ క్రాప్ బుకింగ్ ప్రాతిపదిక
- రాష్ట్రంలో ప్రస్తుతం 2.33 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు.. గత ఏడాదితో పోలిస్తే భారీ పెరుగుదల

2లో

# ఈసీని బీజేపీ అనుబంధ సంస్థలా మార్చేశారు!

- అర్హులైన పేదల ఓట్లు తొలగిస్తున్నారు
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి
- రాష్ట్రవ్యాప్తంగా 'ఓట్ బచావో - దేశ్ బచావో' ఉద్యమం
- రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు విపక్షాల పోరుబాట
- రాష్ట్ర రవాణా, బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

దేశంలో ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలా ఉండాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం.. అధికార బీజేపీకి అనుబంధ సంస్థలా మారిపోయిందని రాష్ట్ర రవాణా , బీ.సి.సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కోహెడ మండలం నకిరికొమ్ముల గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ

# 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం.. ప్రపంచంలో ఎక్కడా లేదు

## తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

- బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు.. మళ్లీ వచ్చేది ఎందుకో చెప్పాలి
- సంక్షేమం ఉచితం కాదు.. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని,

2లో



# ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

## ఇందిరమ్మ టవర్స్ వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు



- 5,218 మంది అర్హుల నుంచి లక్కీడ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2లో

# కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనులు రద్దు



- కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల పనులు రద్దు.
- ప్రాజెక్టుకు రీడిజైన్.. బాధ్యతలు మేఘా సంస్థకు.
- జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు--ముఫకంజా కాలేజీ వరకు స్టీల్ బ్రిడ్జి.
- బంజారాహిల్స్ రోడ్ నెం-1కు కనెక్టింగ్ ర్యాంప్.
- ప్రాజెక్టు వ్యయం రూ.1,090 కోట్ల నుంచి తగ్గింపు.
- ప్యాకేజీ-1: రూ.580 కోట్ల నుంచి రూ.365 కోట్లు.
- ప్యాకేజీ-2: రూ.510 కోట్ల నుంచి రూ.349 కోట్లు.
- కేబీఆర్ పార్క్ చుట్టూ వనేవ్ విధానం శాశ్వతం.
- ప్రాజెక్టుతో రూ.1,200 కోట్ల ప్రజాధనం ఆదా అంచనా.

2లో

PRGI - TGTEL/25/A0348
జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
నిజం దారదు - వార్త ఆగదు
Published by తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
07-10-2026

# సంపాదకీయం

## సర్ విపరీతానికి మరో సరిజోడు!

అంకెలు ఉన్నప్పుడు గారడీలూ ఉంటాయి. ఆ గారడీల వెనుక రాజకీయ ప్రయోజనాలూ ఉంటాయి. ప్రజాస్వామ్యంలో గారడీలు శ్రుతి మించితే అంకెలపై పూర్తిగా విశ్వాసాన్ని కోల్పోతాం. సర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) పేరుతో ఓటర్ల జాబితాల ప్రక్షాళన జరుగుతున్న తీరుని చూస్తుంటే మన అంకెల చక్కదనం స్పష్టంగా వెల్లడవుతోంది. కోట్ల మంది ఓటర్లు జాబితాల నుంచి తొలగిపోతున్నారు. సర్ ప్రక్రియ దేశవ్యాప్తంగా పూర్తయితే పదమూడున్నర కోట్ల మంది ఓటర్ల జాబితా నుంచి వైదొలగే ప్రమాదం ఉందని అంచనాలు వెలువడుతున్నాయి. ఓటరు ఫొటో గుర్తింపు కార్డులు వచ్చిన తర్వాత, పోలింగ్ ప్రక్రియ మొత్తాన్నీ లైవ్ కెమెరాలతో పర్యవేక్షిస్తున్న తర్వాత, ఓటువేయటానికి వచ్చిన వారు అసలా నకిలీయా అని నఖశిఖ పర్యంతం నలుగురైదుగురు ఉద్యోగులూ, పోలింగు ఏజెంట్లూ పరిశీలించటం సర్వసాధారణమైన చోట దొంగ ఓట్లకు ఆస్కారం చాలా తక్కువ. గతంలో లాగా పోలింగ్ బూత్‌ల ఆక్రమణలూ లేవు. కొన్ని చోట్ల ఉన్నా సామాజిక మీడియా సర్వవ్యాప్తమైన తర్వాత రీపోలింగ్‌లూ తప్పటం లేదు. ఇవన్నీ అందరికీ అనుభవంలో ఉన్న విషయాలు. వీటికి తోడు ఏడాదికి ఒకసారి ఓటరు జాబితాల్లో దేశవ్యాప్తంగా సవరణలూ జరుగుతూ ఉంటాయి. అయినా ఇవేమీ చాలవన్నట్లు సర్‌ను చేపట్టి పెద్దఎత్తున ఓటర్లను తొలగించటమే లక్ష్యంగా పెట్టుకుని కోట్లమందిని ఆఫీసుల చుట్టూ తిరిగేటట్లు చేస్తున్నారు. 20 ఏళ్ల కిందట చేపట్టిన సర్ జాబితాలో పేరు లేని వారందరూ తమను తాము ఓటర్లుగా నిరూపించుకోవాల్సిన బాధ్యతను పౌరులపైనే పెట్టి ప్రజాస్వామ్యానికి ఎనలేని సేవ చేస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటనలు గుప్పించింది. సర్ పేరుతో ఓట్ల తొలగింపులో తప్పులు ఒక్కొక్కటీ బయటపడి ఎన్నికల కమిషన్ ప్రతిష్ఠే సర్వభ్రష్టత్వం పొందటం మొదలైన తర్వాత ఇప్పుడు నివారణ చర్యలు మొదలుపెట్టారు. బిహార్, బెంగాల్ ఎన్నికల్లో సర్ నిర్వాకంతో ప్రజాస్వామ్యానికి జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సర్ ప్రక్రియను ప్రత్యక్షంగా చూస్తున్న వారికి బాధితులు ఎవరో తేలికగానే అర్థం అవుతోంది. చదువులు అంతంతమాత్రంగా ఉన్నవారూ, అధికార పత్రాలను జాగ్రత్తగా ఉంచుకోలేని వారూ, నిరుపేదలూ, మధ్యతరగతిలో అట్టడుగున ఉండే వారే ఆ కోవలోకి వస్తారు. సరిహద్దు జిల్లాల్లో అక్రమంగా వచ్చిన ముస్లింలు పెద్ద సంఖ్యలో ఉంటే అక్కడ సర్‌ను చేపట్టినా ఒక అర్థం ఉండేది. మరణించిన వారిని ఎప్పటికప్పుడు ఓటర్ల జాబితా నుంచి తొలగించటానికీ, రెండుమూడు చోట్ల ఓట్లు కలిగి ఉండటాన్ని అరికట్టటానికీ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వాడుకోలేని ఎన్నికల కమిషన్ తన అసమర్థతకు.. కోట్ల మందిని బోనులో నిలబెట్టి పౌరులేనని నిరూపించుకోవాలని ఆదేశించటం కంటే అసంబద్ధత మరొకటి ఉండదు. ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులు సర్ ప్రక్రియకు పనికిరావనటంతోనే మన డేటా నాణ్యతపైనా, వాటిని జారీచేసిన అధికారుల నిజాయితీపైనా నీలినీడలు అలుముకున్నాయి. ఒకనాడు ఒక చేతికి చట్టబద్ధమైనవి ఇప్పుడు మరో చేతికి చట్టవిరుద్ధంగా మారాయి. మన వ్యవస్థల ద్వంద్వ ప్రమాణాలకు ఇంతకంటే నిదర్శనం ఇంకోటి కనపడదు.

సరిహద్దు జిల్లాల్లో అక్రమంగా ప్రవేశించిన వలసదారులను ఓటర్ల జాబితా నుంచి ఏరివేయటం పేరుతో మొదలైన సర్ ప్రక్రియకు ఇప్పుడు మరొకటి తోడవుతోంది. మన జనాభా కూర్పులో మార్పులను పరిశీలించటానికి ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ రాష్ట్రాలకు ఇటీవల పంపిన 35 ప్రశ్నలను చూస్తే మతానికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో తేలికగా అర్థం అవుతుంది. అటువంటి సమాచారాన్ని సేకరించటం ద్వారా ఏం చేయబోతున్నారో ఇప్పుడే చెప్పలేం. మనది లౌకిక రాజ్యాంగం అవ్వటం వల్ల ఒక్క జనాభా లెక్కల్లో తప్ప ప్రత్యేకంగా మతాల వారీగా వివిధ అంశాలపై సమాచారాన్ని సేకరించటం సాధ్యంకాదు. జనాభా సేకరణలో కులాల వారీ లెక్కలు సేకరిస్తామని ఆర్భాటంగా హామీ ఇచ్చిన కేంద్రం.. చివరికి ప్రజలు స్వచ్ఛందంగా చెప్పే కులాల పేర్లను మాత్రమే నమోదుచేస్తామని ప్రకటించింది. రాజ్యాంగంలో వెనుకబడిన తరగతులు అని మాత్రమే ఉందనీ వెనుకబడిన కులాలు అనే ప్రస్తావనే లేదనీ.. కాబట్టి కులాల జాబితాలను ఖాయం చేసుకుని అందరినీ వాటిల్లోకి ఇమడ్చలేమనీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్రాల వారీగా సిద్ధంగా ఉన్న బీసీ కులాల జాబితాలను ప్రామాణికంగా తీసుకోవాలని కోరిన డిమాండ్లనూ తిరస్కరించింది. వెనుకబడిన తరగతులు అని మాత్రమే రాజ్యాంగంలో ఉంటే కులాల ఆధారంగా రిజర్వేషన్లను ఎలా కల్పిస్తున్నారన్న ప్రశ్నకు జవాబును ఇవ్వటం కేంద్ర ప్రభుత్వానికి సాధ్యం కాకూడదు. కానీ రాజకీయ అవసరాల కోసం ఏదైనా సాధ్యమవుతుందని చెప్పటానికి ఇంతకు మించిన తార్కాణం ఉండదు. ఉన్నతస్థాయి కమిటీ పంపిన కొన్ని ప్రశ్నలను చూస్తే మతాలవారీ సమాచారం ఏ స్థాయిలో సేకరించదలుచుకున్నారో తేలికగా అర్థమవుతుంది. గత 15 ఏళ్లుగా వాహనాలను ఏ మతం వారు కొనుగోలు చేశారో వివరాలు కావాలని కమిటీ అడిగింది. అంటే జిల్లాల్లోని రవాణాశాఖలు వాహన కొనుగోలుదారులను మతాలపరంగా వర్గీకరించి సమాచారాన్ని అందచేయాలి. అలాగే సరిహద్దు జిల్లాల్లో వాణిజ్య వాహనాల సంఖ్యలో అనూహ్య పెరుగుదల ఉంటే తెలియచేయాలనీ కోరింది. మతాల వారీగా పాఠశాల విద్యార్థుల నమోదు కావాలనీ అడిగింది. గిరిజన ప్రాంతాల్లో ఏర్పడిన ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు మతసంస్థలు ఏర్పాటుచేసిన వాటి వివరాలు అందివ్వాలనీ అడిగింది. గడచిన 15 సంవత్సరాల్లో జిల్లాల్లో ఏర్పాటైన దేవాలయాలు, మసీదులు, చర్చిలు, ఇతర మతపరమైన నిర్మాణాల వివరాలు కావాలని కూడా కోరింది. ఇంతటితో అయిపోలేదు. ఆస్తుల రిజిస్ట్రేషన్ల సమాచారం కూడా మతాలవారీగా కావాలని పేర్కొంది. ఇప్పటివరకూ కమిటీ పంపిన అన్ని ప్రశ్నలనూ అధికారికంగా వెల్లడించలేదు. అవి వెల్లడైతే గానీ పూర్తి చిత్రం అర్థంకాదు. గతంలో ఎన్నడూ మనదేశంలో ఇలా ఆస్తులు, వాహనాలు, విద్యార్థుల గురించి మతపరమైన సమాచారాన్ని జిల్లాల వారీగా ఈ రీతిలో అడగలేదు. నిజానికి మత, కులపరంగా ప్రజలందరూ ఏ సామాజిక, ఆర్థిక స్థాయిల్లో ఉన్నారో పక్కాగా సమాచారాన్ని తెలుసుకుంటే వచ్చే నష్టం ఏమీ ఉండదు. కానీ ఆ సమాచారాన్ని దేనికి ఉపయోగిస్తారన్నదే కీలకం.

రాజ్యాంగం ప్రకారం అటువంటి సమాచారాన్ని సేకరించటం సబబా? కాదా? అన్న దానిపై ఏకాభిప్రాయం రాదు. విషయం కోర్టులకు ఎక్కి వాదోపవాదాలు జరిగితేనే దాని చట్టబద్ధతపై స్పష్టత వస్తుంది. కులాల వెనుకబాటుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించటానికి కోర్టులు ఎప్పుడో అంగీకరించాయి. కానీ మతపరమైన సమాచారాన్ని అలా సేకరించటంపై ప్రత్యేక తీర్పులు వచ్చినట్లు స్పష్టంగా కనపడదు. కులపరంగా సమాచారాన్ని సేకరించటానికి రిజర్వేషన్ల కల్పన అనేది బలమైన ఆధారంగా ఉంది. మతాలపరంగా రిజర్వేషన్లు ఉండకూడదని గట్టి వాదనలు ఉన్న నేపథ్యంలో ఉన్నతస్థాయి కమిటీ తలపెట్టిన సమాచార సేకరణ వివాదాలకు దారితీయకుండా ఉండదు. ముస్లింల సామాజిక, విద్యా, ఉద్యోగాల పరిస్థితిపై సచార్ కమిటీ (2005) ఏర్పాటైనప్పుడు బీజేపీ తీవ్రంగా విమర్శించింది. దాన్నొక జాతి వ్యతిరేక చర్యగా అభివర్ణించింది. మతమార్పిడులతో జనాభాలో వస్తున్న మార్పులను పరిశీలించటం ఇప్పటి కమిటీ లక్ష్యమైతే, సచార్ కమిటీ ముస్లింల సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకోటానికి ఏర్పాటైంది. సచార్ కమిటీకి ముందు ముస్లింల గురించి సమగ్ర అధ్యయనం ఏదీ జరగలేదు. రాష్ట్రాల వారీగా కొన్నిచోట్ల జరిగినా కేంద్ర ప్రభుత్వంలో ప్రాతినిధ్యంపై సరైన సమాచారం లేదు. ఇప్పటి లక్ష్యం ఏదైనా, రాజకీయ అజెండా భిన్నమైందైనా జిల్లాల వారీ మతపరమైన సమాచారాన్ని నిజాయితీగా, సమగ్రంగా తెలుసుకుంటే ముస్లింలు అభివృద్ధిపరంగా ఎక్కడున్నారో స్పష్టమవుతుంది. అప్పుడు రాజకీయ లబ్ధికోసం చేసే ప్రచారాల్లోని అసలు బండారం బయటపడుతుంది. సచార్ కమిటీ నివేదిక ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 4.9శాతం మాత్రమే ముస్లింలు ఉన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ పోస్టుల్లో వారి సంఖ్య 3.2శాతం కూడా దాటలేదు. పరిశ్రమలు, భూములు, మంచి ఇళ్లు, శాశ్వత ఉద్యోగాలు, ఉన్నత చదువులు.. ఇలా దేన్ని తీసుకున్నా ముస్లింలు ఇప్పటికీ వెనుకబడే ఉన్నారు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వచ్చిన ముస్లింలతో ఇతర ప్రజలకు ఉపాధి పోతున్నదన్నది కూడా పాక్షిక సత్యమే. చౌక కూలికి వచ్చే వాళ్లతో ఆర్థికంగా తక్కువ స్థాయిలో ఉన్న స్థానిక శ్రమజీవులపైనే ఉపాధిపరంగా మొదటి దెబ్బపడుతుంది. సరిహద్దు జిల్లాల్లో ముస్లింలే అధికంగా ఉంటారు కాబట్టి వాళ్లే ప్రధానంగా ప్రభావితం అవుతారు.

మరణాలతో పోల్చితే జననాల రేటు పడిపోతున్న స్థితికి దేశం క్రమేపీ జారుకుంటోంది. ముస్లింల్లో కూడా ఇదే కనపడబోతోంది. ఇట్లాంటి పరిస్థితుల్లో ముస్లింల వల్ల భారత్ జనాభా కూర్పుకు వచ్చే ప్రమాదం అసాధ్యంగానే భావించాలి. ధనిక దేశంగా మారకుండానే వృద్ధాప్యదేశంగా భారత్ మారే అవకాశం ఉందని ఇప్పటికే హెచ్చరికలూ మొదలయ్యాయి. అందుకే ముస్లింల జనాభా ఇబ్బందికర స్థాయిలో పెరగటం ఏ రకంగా చూసినా వాస్తవరూపం దాల్చదు. అసలు ప్రమాదం వారిని అన్నివిధాలుగా అభద్రతలోకి నెట్టివేయటంలోనే ఉంది. వాళ్లతో ముడిపడిన ప్రతి సాంస్కృతిక అంశాన్నీ, కళనీ, భాషనీ, సాహిత్యాన్నీ, చరిత్రనీ దేశానికి అరిష్టంగా చూడటమే సమస్యకు కారణమవుతోంది. ఒకప్పుడు జిన్నా హిందువులూ, ముస్లింలూ వేర్వేరు జాతులనీ, భిన్న నాగరికతలకు చెందినవారనీ, వారి మధ్య సహజీవనం పొసగదనీ విస్తృతంగా చేసిన ప్రచారం దేశవిభజనకు దారితీసింది. అలాగే భారతదేశంలో కులాలూ, మతాలూ విడివిడి జాతుల్లా వ్యవహరిస్తాయనీ ఎప్పటికీ ఇక్కడి ప్రజల్లో ఏకదేశ భావన రాదనీ బ్రిటన్ పాలకులూ విశ్వసించారు. ఇప్పటికీ కొన్ని మార్పులతో ఆ ఆలోచనలనే పదిలపరచుకుని

## 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం..

మొదటి పేజీ తరువాయి

అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.

?రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.

### సంక్షేమం ఉచితం కాదు.. పెట్టుబడే

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా చూడొద్దని భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులపై చేస్తున్న ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తిరిగి ప్రయోజనం చేకూర్చే పెట్టుబడిగా అభివర్ణించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందడం ద్వారా రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలన్నింటి అంతిమ లక్ష్యం పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమేనని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.

### బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్తు లేదు

బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చేస్తున్న ప్రకటనలపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో స్పందించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ వస్తామని చెబుతున్నారని, అసలు ఏం చేయడానికి వస్తున్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను ఆపడానికి వస్తారా? సన్నబియ్యం పంపిణీ నిలిపివేయడానికి వస్తారా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆపడానికి వస్తారా? మహిళల వడ్డీలేని రుణాలు నిలిపివేయడానికి వస్తారా? పేద విద్యార్థులకు అందుతున్న ఆర్థిక సాయాన్ని ఆపడానికి వస్తారా? అని భట్టి ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు.

### నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి కుటుంబం తమ కుటుంబానికి భద్రత ఉందనే ధైర్యంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన పథకంగా ఇందిరమ్మ కుటుంబ బీమాను అమలు చేయనున్నట్లు తెలిపారు.

రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే పాఠశాలలో ఒకే కుటుంబంలా చదువుకునేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ మీడియం విద్యతో పాటు క్రీడలు, స్టేడియం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు.

### ప్రజలే మా కుటుంబం

కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తమ కుటుంబమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నారని, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు లభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని భట్టి అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారాన్ని ప్రదర్శించడానికి కాకుండా ప్రజలు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడానికి పనిచేయాలని, ఆ కోవాలోనే ఉత్తం దంపతులు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అభివర్ణించారు. మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన ప్రాంతం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

## ఈసీని బీజేపీ అనుబంధ సంస్థలా మార్చేశారు!

మొదటి పేజీ తరువాయి

గతంలో ఒక్క అర్హులైన ఓటరు కూడా లిస్టు నుంచి గల్లంతు కాకూడదనే ఉద్దేశంతో సవరణలు జరిగేవని, కానీ ప్రస్తుతం కమిషన్ అధికారులు భయంతో, బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఉన్న పేదల ఓట్లను ఉద్దేశపూర్వకంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటక, బీహార్, బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఎన్నికలకు ముందే గెలుపు కోసం ఇలాంటి కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒక రాజకీయ పార్టీకి అధికార ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని, ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### గల్లీ గల్లీలో 'ఓట్ బచావో' పోరు..

రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నేతలు స్పష్టం చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల ఓట్లను కాపాడేందుకు కాంగ్రెస్‌తో పాటు ప్రజాస్వామిక పార్టీలన్నీ ఏకమై దేశవ్యాప్తంగా గల్లీ గల్లీలో 'ఓట్ బచావో - దేశ్ బచావో' పేరిట ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి ఈ కార్యక్రమాన్ని పెద్దఎత్తున ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల గొంతును వినకుండా కేవలం 'మన్ కీ బాత్' పేరుతో తమ మాటలే వినాలనే నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని విమర్శించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం పౌర సమాజం, రాజకీయ పార్టీలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈసీ తీరు మారకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ పనులు రద్దు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టిన ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌ల నిర్మాణ పనులను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఆ ప్రాజెక్టుకు సంబంధించి రీడిజైన్ చేస్తూ ఆ బాధ్యతలను మేఘా సంస్థకు అప్పగిస్తూ పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే టెండర్ విధానంలో చెల్లించిన డిపాజిట్లను తిరిగి చెల్లిస్తూ కేఎన్ఆర్ నిర్మాణ సంస్థకు జారీ చేసిన లెటర్ ఆఫ్ అవార్డును ఉపసంహరించుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రాజెక్టు రీడిజైనింగ్‌లో భాగంగా జూబ్లీహిల్స్ చెక్ పోస్టు నుంచి ముఫఖంజా కాలేజీ వరకు స్టీల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఆ వంతెనను బంజారాహిల్స్ రోడ్ నెం-1 కు అనుసంధానించేలా ర్యాంప్ ఏర్పాటు చేయనున్నారు. గతంలో అనుమతి ఇచ్చిన రూ.1,090 కోట్ల నిధులను కుదించారు. ప్యాకేజీ-1లో మంజూరైన ప్రాజెక్టు వ్యయం రూ.580 కోట్ల నుంచి రూ.365 కోట్లకు తగ్గించగా... ప్యాకేజి-2లో మంజూరైన ప్రాజెక్టు వ్యయాన్ని రూ.510 కోట్ల నుంచి రూ.349 కోట్లకు కుదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

'కేబీఆర్ పార్కు చుట్టూ హెచ్-సిటీ పనులను రద్దు చేశాం. పార్కు చుట్టూ వన్‌వే విధానం శాశ్వతంగా అమలు చేస్తాం. దీనివల్ల భారీ మొత్తంలో ప్రజాధనం ఆదా అవుతుంది. నాగార్జున

## 25 ఏళ్ల నాయకత్వం..

మొదటి పేజీ తరువాయి

"గుజరాత్‌లో విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టిన మోదీ.. అక్కడ అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దార్శనికతతో ముందుకెళ్తున్నారు. చిన్నతనంలో తన తల్లి ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను, దేశంలో పేదరికాన్ని స్వయంగా చూసిన ఆయన.. ఆ అనుభవాలతో ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారు. మహిళలు, రైతులు, యువతకు అవకాశాలను విస్తరించేందుకు కృషి చేస్తున్నారు. ధైర్యంతో సంస్కరణలు చేపడుతున్నారు. మోదీ నాయకత్వంలో మూలధన వ్యయం రూ.12 లక్షల కోట్లకు పెరిగింది. హైవేల విస్తరణ, రైల్వేల ఆధునికీకరణ వేగంగా జరుగుతోంది.

ఆయన పాలనలో డిజిటల్ సేవల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లు, అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న వేళ.. తన నాయకత్వ సామర్థ్యంతో దేశాన్ని సరైన దిశలో ముందుకు తీసుకెళ్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై మన దేశానికి ప్రాధాన్యం మరింత పెరుగుతోంది. సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటివి.. దేశ భద్రత విషయంలో ప్రధాని మోదీ రాజీపడని వైఖరిని స్పష్టం చేస్తున్నాయి. 2047 నాటికి సుసంపన్న, అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించేందుకు సమష్టి కృషి చేయాలన్న ప్రధాని మోదీ దార్శనికతకు మద్దతుగా నిలుస్తూ ఈ తీర్మానానికి ఆమోదం తెలుపుతున్నట్లు" క్యాబినెట్ వెల్లడించింది.

## వైమానిక దళం కొత్త చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

మొదటి పేజీ తరువాయి

భారత వైమానిక దళం నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం అశుతోష్ 'చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్' బాధ్యతలు స్వీకరించి.. 2028 డిసెంబర్ 31వరకు ఈ బాధ్యతల్లో కొనసాగనున్నారు.

1966 డిసెంబర్‌లో జన్మించిన ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్.. 1986 డిసెంబర్‌లో వాయుసేనలో చేరారు. నాలుగు దశాబ్దాల కాలంలో వివిధ హోదాల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్‌గా ఉన్నారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్, ఆపరేషన్ సిందూర్ వంటి అనేక కీలక ఆపరేషన్‌లలో పనిచేశారు. మిరాజ్-2000, మిగ్, జాగ్వార్, తేజస్ వంటి వివిధ యుద్ధ విమానాల్లో 3,500 గంటలకు పైగా విమానయాన అనుభవం ఉంది.

## న్యాయస్థానాలు 'ఎన్నికల'ను పక్కనపెట్టిన వేళ!

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల పిటిషన్లకు సంబంధించి గతంలో చర్యలు తీసుకున్న కొన్ని కేసులను పరిశీలిస్తే..

ఇందిరా గాంధీ ఎన్నిక: 1971 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి ఇందిరా గాంధీ గెలుపొందారు. అయితే, ఆమె ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి గెలుపొందారని ఆరోపిస్తూ ప్రత్యర్థి రాజ్‌నారాయణ్ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విచారించిన అలహాబాద్ హైకోర్టు.. ఇందిరాగాంధీ ఎన్నికను రద్దు చేస్తూ 1975 జూన్ 2న తీర్పు వెలువరించింది. ఇది నాటి ఎమర్జెన్సీకి (జుఎవతీస్త్రవఅఎం 1975) దారితీసింది.

ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను: 1977లో కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన సీహెచ్ మహ్మద్ కోయా, కే.ఎం.మణిల ఎన్నికను స్థానిక హైకోర్టు రద్దు చేసింది. ఎన్నికల ముందు మతపరమైన ప్రచారానికి పాల్పడ్డారనే ఆరోపణలపై ఈ చర్యలు తీసుకుంది. అప్పుడు వీరిద్దరూ ఏకే ఆంటోనీ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారు. అయితే, చివరకు సుప్రీం కోర్టు వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

పిళ్లై వర్సెస్ జోస్ కేసు: 1982లో కేరళలోని నార్త్ పరావుర్ నియోజకవర్గంలోని 50 పోలింగ్ స్టేషన్లలో తొలిసారి ప్రయోగాత్మకంగా ఈవీఎంలను ఉపయోగించారు. సీపీఐ నేత శివన్ పిళ్లై విజయం సాధించారు. అయితే, ఈవీఎంల వినియోగానికి చట్టపరమైన నిబంధన ఏమీ లేదని వాదిస్తూ ప్రత్యర్థి ఎ.సి జోస్ న్యాయస్థానంలో సవాలు చేశారు. విచారించిన కోర్టు.. పిళ్లై ఎన్నికను రద్దు చేసి ఆ యాభై పోలింగ్ స్టేషన్లలో రీపోలింగ్‌కు ఆదేశించింది. ఆ ఎన్నికలో జోస్ (గూజ జీశింవ) విజయం సాధించారు.

ఎం.జే జాకబ్ కేసు 2006: కేరళలో 2006 అసెంబ్లీ ఎన్నికల్లో పిరవోమ్ నియోజకవర్గం నుంచి ఎల్డీఎఫ్ అభ్యర్థి ఎం.జె జాకబ్ ఎన్నికయ్యారు. అయితే, ఎన్నికల్లో నిబంధనలు ఉల్లంఘించారని.. ముఖ్యంగా ప్రత్యర్థి (టి.ఎం జాకబ్) ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రచారం చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈ కేసును విచారించిన కేరళ హైకోర్టు ఎం.జె జాకబ్ ఎన్నికను పక్కనపెట్టగా.. ఈ తర్వాత హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు స్టే విధించింది.

ఓపీ రవీంద్రనాథ్ కేసు: 2019 లోకసభ ఎన్నికల్లో భాగంగా తమిళనాడులోని థేని నియోజకవర్గం నుంచి గెలుపొందిన ఓపీ రవీంద్రనాథ్ ఎన్నికను మద్రాస్ హైకోర్టు 2023లో రద్దు చేసింది. పన్నీర్‌సెల్వం కుమారుడైన రవీంద్రనాథ్.. తన నామినేషన్ పత్రాల్లో ఆస్తులు, ఆదాయ వివరాలు దాచిపెట్టడంతోపాటు ఓటర్లకు ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించారని ఆరోపిస్తూ స్థానిక ఓటరు న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. మద్రాస్ హైకోర్టు చర్యలు తీసుకోగా.. దానిపై సుప్రీం కోర్టు స్టే విధించింది.

## ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, అక్టోబర్ 06:

క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్దేశించామని అయితే ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ. 90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తామని చెప్పామని వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సహచర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కే.పీ, వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గౌర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ టవర్స్ ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి, 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు.

ప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే సూచనలు చేసినట్లు వెల్లడించారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.

"మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి.. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
07-10-2026

# మంజీరా వాగులో అక్రమ ఇసుక దందా

అందోల్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ అందోల్ మండల ప్రతినిధి): అందోల్ మండల పరిధిలోని సరాపల్లి, కొర్పోల్, శివంపేట్, చౌటకూర్ గ్రామాల పరిసరాల్లో మంజీరా వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తెల్లవారుజామునే ఇసుక తరలింపు వాహనాలు తిరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం సాయంత్రం వేళల్లో తనిఖీలకు వస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులు తనిఖీలకు వచ్చే సమయానికి ఇసుక తరలింపు వాహనాలు అక్కడ లేకపోవడంతో అక్రమ ఇసుక దందాపై చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ ఇసుక తరలింపుతో పంట పొలాలు దెబ్బతింటున్నాయని, భూగర్భ జలాలు



తగ్గిపోవడంతో సాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొందరు గ్రామస్తులు అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, అక్రమ ఇసుక తరలింపునకు ఎవరి అండదండలు ఉన్నాయో సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. మంజీరా వాగు ప్రాంతాన్ని పర్యవేక్షించే తహసీల్దార్, ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సమగ్రంగా తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక తరలింపును అరికట్టాలని రైతులు కోరుతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు చేపట్టి ఇసుక తరలింపు వాహనాలను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మంజీరా వాగులో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అక్రమ ఇసుక తరలింపుపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది

# మల్లంపల్లి కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా సతీష్ ఎన్నిక



సిద్దిపేట సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 6 అక్కన్నపేట మండలం మల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు బుర్ర ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడిగా సూదుల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నిక చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# 17 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

చింతకాని, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ చింతకాని ప్రతినిధి): చింతకాని మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ కరుణశ్రీ అధ్యక్షతన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన చెక్కులను 17 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయపరంగా కోర్టులో సవాల్ చేసి విజయం సాధించడంతో పేదలకు అందాల్సిన చెక్కుల పంపిణీ తిరిగి కొనసాగుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, ఈ పథకాల ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని కుటుంబంలో ఒకరు మరణిస్తే రూ.5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించే కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి చుంచు శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ జిల్లా కమిటీ సభ్యుడు కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి ఏఎంసీ డైరెక్టర్లు బందెల నాగార్జున, ఎస్కే కాసిం, ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వరరావు, నాగులవంచ సహకార





సంఘం అధ్యక్షుడు నల్లమోతు శేషగిరి, ఆర్ఐ ఏకవీర, గ్రామ సర్పంచులు జడ ప్రమీల, పరస రామచంద్రరావు, చేపలమడుగు వీరబాబు, మొగిలి కృష్ణయ్య, ఏపూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్ట్ జోగ్గిల రాజు జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా: సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 7 సంగారెడ్డి జిల్లా తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీ జోగ్గిల రాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి జర్నలిస్టులు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నేషనల్ ఈసీ మెంబర్ వి. వెంకటేశం మరియు జిల్లా స్టేట్ సహాయ కార్యదర్శి ఎం. పోచయ్య తదితరులు కలిసి జోగ్గిల రాజు ని సాదరంగా టవల తో సన్మానించారు. అనంతరం వారి సమక్షంలో కేక్ కట్ చేసి, వేడుకను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం రాజు చేస్తున్న సేవలను కొనియాడుతూ, వారు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఇలాగే కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొని రాజు కు శుభాకాంక్షలు తెలిపారు

# సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామచంద్రారెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ ప్రతినిధి): తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా చౌటకూర్ మండలం సరాఫ్‌పల్లి గ్రామ సర్పంచ్ నందికంటి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్, తెలంగాణ పంచాయతీ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సర్పంచుల సంఘం ప్రతినిధులు రామచంద్రారెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి రామచంద్రారెడ్డికి నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీల అభివృద్ధితో పాటు సర్పంచుల సమస్యల పరిష్కారానికి సంఘం మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. గత ఏడాది డిసెంబరులో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో చౌటకూర్ మండలం సరాఫ్‌పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నందికంటి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు





సన్నిహితుడిగా ఆయన కొనసాగుతున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన సర్పంచుల సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సర్పంచుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు గ్రామపంచాయతీల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహతో పాటు తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ రాంసాన్‌పల్లి గ్రామ సర్పంచ్ పండుగ అనుమంతు, ఉప సర్పంచ్

# 16వ వార్డులో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం

అందోల్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ ప్రతినిధి):



ఐసీడీఎస్ జోగిపేట ప్రాజెక్టు ఆధ్వర్యంలో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని జోగిపేట 16వ వార్డులోని స్థానిక అవుసలి సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది విపులంగా అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు వివరించారు. కార్యక్రమానికి అందోల్--జోగిపేట మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), 16వ వార్డు కౌన్సిలర్ పట్లోల శ్రీనివాస్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి, ఐసీడీఎస్ సీడీపీఓ మధులత, ఎంఈపీఎంఏ టీఎంసీ బిక్షపతి గౌడ్‌తో పాటు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఎంఈపీఎంఏ ఆర్పీలు పాల్గొన్నారు.

# అంకుర ఆసుపత్రిలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

ఖమ్మం, అక్టోబర్ 6 (సందేశం టైమ్స్ శెట్టి సురేష్): ఖమ్మం నగరంలోని అంకుర ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. రామారావు మంగళవారం ఆకస్మికంగా సందర్శించి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, ల్యాబొరేటరీ, స్కానింగ్ విభాగాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, ల్యాబ్ పరీక్షల ప్రమాణాలు, స్కానింగ్ సేవల వివరాలతో పాటు సంబంధిత రిజిస్టర్లను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డా. రామారావు మాట్లాడుతూ ఆసుపత్రిలోని ప్రతి విభాగం ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని, అన్ని విభాగాల రికార్డులను ఎప్పటికప్పుడు పక్కాగా నమోదు చేస్తూ రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాన్ని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని



ఆసుపత్రి యాజమాన్యానికి స్పష్టం చేశారు. తనిఖీ సమయంలో అంకుర ఆసుపత్రి మేనేజర్ కందిమల్ల రామారావుతో పాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లిలో రీ-సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్ సంగీత




అందోల్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ అందోల్

అందోల్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి సంగీత పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్, ఆర్డీఓ, ఎంఆర్ఓలకు పలు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట ఏడీఐ హైనెస్ ఉన్నారు. సర్వే నంబర్ వారీగా ప్రతి పట్టాదారుడిని పిలిపించి, వారి పేరుపై ఉన్న భూమి విస్తీర్ణం ఎంత, ప్రస్తుతం ఎంత భూమి వారి ఎంజాయ్‌మెంట్‌లో ఉందనే వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, పట్టాదారుల వారీగా భూమి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం కొండారెడ్డిపల్లి తండాలోని ప్రాథమిక పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమై వారి చదువు, విద్యాభ్యాసం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులతో తెలుగు, ఇంగ్లిష్ పుస్తకాలను చదివించి, వారి విద్యా ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు.

## రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు ఘన సన్మానం



నారాయణఖేడ్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ ప్రతినిధి):

టీజీఎస్ఆర్టీసీ నారాయణఖేడ్ డిపో రిటైర్డ్ ఉద్యోగుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగులు డి. పాండు, మల్లయ్యస్వామి, దినదయాల్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి సేవలను గుర్తుచేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పి. నగరేశం, డిపో సెక్రెటరీ ఎన్. రాములు, కోశాధికారి పి.జె. శంకర్, రాష్ట్ర కార్యదర్శి కే. జనార్ధన్, ఎం. శంకరయ్య, స్వామి, ఎం. విటల్, బి. నర్సింలు తదితర రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పుల్కల్ మండలంలో కరెంట్ కోతలపై రైతుల ధర్నా



నియోజకవర్గం సందేశం టైమ్స్ ప్రతినిధి కే మల్లేష్ గౌడ్

పుల్కల్ మండల కేంద్రంలో రైతుల కరెంట్ కోతల సమస్యపై జరిగిన ధర్నా మరియు మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ గారి ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం గురించి సమాచారాన్ని అందించినందుకు ధన్యవాదాలు. రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ జరిగిన ఈ కార్యక్రమం గురించి మీరు ఇక్కడ వార్తను లేదా వివరాలను పంచుకున్నారు. ఈ విషయానికి సంబంధించి మీరేమైనా ప్రత్యేకంగా సమాచారం కోరుతున్నారా? లేదా దీనిని వార్తా నివేదికలాగా మార్చడమో, సోషల్ మీడియా పోస్ట్ లాగా తయారు చేయడమో కావాలా? తెలియజేస్తే దానికి తగినట్లుగా సహాయం చేస్తాను.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- వేలాది జీడిమామిడి మొక్కలతో పచ్చదనానికి బాట
- మొక్కలు నాటడమే కాదు, సంరక్షణ కూడా బాధ్యతే: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా





మెదక్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. పచ్చదనం పెంచడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. రైతులకు అదనపు ఆదాయం అందించే ఉద్యాన పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రామాయంపేట--సిద్దిపేట మధ్య చీఎ-765ఐ+ జాతీయ రహదారి వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జీడిమామిడి మొక్కను నాటారు. సుమారు 43 కిలోమీటర్ల మేర చేపట్టిన ఈ కార్యక్రమంలో 30--35 వేల జీడిమామిడి మొక్కలు నాటే లక్ష్యంతో పనులు చేపట్టారు. మొక్కలు నాటడంతో పని పూర్తికాదని, వాటిని కుటుంబ సభ్యుల్లా భావించి సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గవర్నర్ సూచించారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, రక్షణ కల్పించడం, వాటి ఎదుగుదలను పర్యవేక్షించడం ద్వారా కార్యక్రమ లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరమని గవర్నర్ అన్నారు. క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా చైతన్యం కల్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు చేస్తున్న కృషిని అభినందించారు. ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ రామాయంపేట--సిద్దిపేట మధ్య గతంలో రహదారికి ఇరువైపులా పెద్ద సంఖ్యలో చెట్లు ఉండేవని, జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వాటిని తొలగించడంతో పచ్చదనం తగ్గిందన్నారు. ఈ నేపథ్యంలో రహదారి వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించకపోతే భవిష్యత్‌లో ప్రకృతి వైపరీత్యాల ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దానకిశోర్, మల్క కొమురయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నశాముక్త భారత్--టీబీ ముక్త భారత్‌కు ప్రజా భాగస్వామ్యం కీలకం

- నశాముక్త మెదక్ దిశగా సమష్టిగా కదలాలి - జీవితానికి అవును.. నషాకు నో అన్నదే మన నినాదం: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా



మెదక్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):

సమాజంలో మార్పు రావాలంటే ముందుగా ప్రతి ఒక్కరూ తమలో తాము మార్పు తీసుకురావాలని తెలంగాణ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, నషాకు అలవాటు పడబోమని ప్రతి ఒక్కరూ సంకల్పం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ ఐడీఓసీలో నిర్వహించిన నశాముక్త భారత్ కార్యక్రమంలో గవర్నర్ పాల్గొని నశాముక్తి ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశాన్ని నశాముక్తంగా మార్చేందుకు చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో యువత కీలకపాత్ర పోషించాలని అన్నారు. భారత్ ప్రపంచంలోనే అత్యంత యువ దేశాల్లో ఒకటని, యువశక్తి నషా బారిన పడితే దేశ అభివృద్ధికి తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. "జీవితానికి అవును.. నషాకు నో" అన్న సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. నశాముక్త భారత్‌తో పాటు టీబీ ముక్త భారత్ లక్ష్య సాధనకు కూడా సమష్టిగా కృషి చేయాలని గవర్నర్ అన్నారు. టీబీ పూర్తిగా నయం చేయగల వ్యాధేనని, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మందులను క్రమం తప్పకుండా తీసుకుంటే టీబీ నుంచి పూర్తిగా కోలుకోవచ్చని చెప్పారు. నశాముక్తి, టీబీ నిర్మూలనపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నశాముక్తి ఉద్యమం ఇంటి నుంచే ప్రారంభం కావాలని, కుటుంబం నుంచి పాఠశాల, గ్రామం, మండలం, జిల్లా స్థాయికి అవగాహన విస్తరించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎవరైనా నషాకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు గుర్తిస్తే మౌనంగా ఉండకుండా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. నశాముక్తి ఒక్కరి బాధ్యత కాదని, ఇది మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అధికారులు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు సమష్టిగా కృషి చేసినప్పుడే మెదక్‌ను నశాముక్త జిల్లాగా తీర్చిదిద్దగలమన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు సమర్థవంతమైన చర్యలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టినందుకు తెలంగాణ పోలీసులకు దేశంలోనే తొలి ట్రోఫీ లభించడం అభినందనీయమని గవర్నర్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీసులను అభినందించారు. జూన్‌లో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ శాస్త్రి స్టేడియంలో వేలాది మంది విద్యార్థుల సమక్షంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ సభ్యులు తదితరులు నశాముక్తి సంకల్పం చేసిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు. ఆ సంకల్పాన్ని ఒక కార్యక్రమానికే పరిమితం చేయకుండా ప్రతి పాఠశాల, గ్రామం, కుటుంబానికి తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాయకత్వంలో నశాముక్తి సంకల్పాన్ని మెదక్ జిల్లా ప్రజా సంకల్పంగా మార్చాలని అన్నారు. ఎక్కడైనా నషాకు సంబంధించిన కార్యకలాపాలు కనిపిస్తే పోలీసు, పౌర పరిపాలన సమన్వయంతో తక్షణమే సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రూపొందించే కార్యాచరణకు అనుగుణంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. నశాముక్త మెదక్, టీబీ ముక్త మెదక్, ఆరోగ్యవంతమైన, సురక్షితమైన, శక్తిమంతమైన సమాజం లక్ష్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు మాట్లాడుతూ నషాముక్త్ మెదక్, నషాముక్త్ తెలంగాణ సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అంతకుముందు నషాముక్త్ భారత్ సెల్ఫీ పాయింట్ వద్ద గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం మహిళా శక్తి స్టాళ్లను సందర్శించి స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. దానకిశోర్, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డీవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. నశాముక్త్ భారత్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మెదక్ ఐడీఓసీకి చేరుకున్న గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాకు మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ శ్రీ మాధవనేని రఘునందన్‌రావు, ఎమ్మెల్యే రోహిత్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎస్పీ డీవి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్టీవో రమాదేవి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐడీఓసీ వద్ద నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ 2029 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్థాలు లేని రాష్ట్రంగా నిలపాలని ఆకాంక్షించారు. హిమాచల్‌ప్రదేశ్ తరహాలో తెలంగాణలో ప్రతి ఇంటికీ నశాముక్తి సందేశాన్ని తీసుకెళ్లేందుకు మీడియా సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2029 నాటికి మత్తు పదార్థాలు లేని భారతదేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో నశాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. నశాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ ప్రచారంలో దేశంలో మొదటి స్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్ర పోలీసులను గవర్నర్ అభినందించారు. ప్రతి నెలా కనీసం ఒక పాఠశాలలో యువతకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మార్చేందుకు విచ్ఛిన్నకర శక్తులు ప్రయత్నిస్తున్నాయని గవర్నర్ పేర్కొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లు తల్లిదండ్రులు గుర్తిస్తే ఆదిలోనే వారిని వాటికి దూరంగా ఉంచేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. హైదరాబాద్‌లో జూన్ నెలలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల సమక్షంలో 15 వేల మంది విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు. అదే విధంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులతో నశాముక్తి ప్రతిజ్ఞ చేయించాలని పిలుపునిచ్చారు.

17

# కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తెకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**సూర్యాపేట, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి):**



గవర్నర్ కోటాలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ పదవిని తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుమార్తె డాక్టర్ పవిత్ర వాణికి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టీఆర్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కస్తూరిబజార్‌లోని అప్పం వీరయ్య స్మారక భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30న సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో పద్మశాలి కులస్తులకు సరైన గౌరవం, గుర్తింపు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి సముచిత గౌరవం కల్పించాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడిగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిస్వార్థంగా పోరాడిన నాయకుడిగా కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి ఉద్యమ నాయకుడిగా బాపూజీ చేసిన త్యాగాలను గుర్తించి, ఆయన ఏకైక కుమార్తె డాక్టర్ పవిత్ర వాణికి గవర్నర్ కోటాలో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని తెలంగాణ పద్మశాలి సమాజం తరఫున ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. బాపూజీకి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా ఆయన త్యాగాలు, సేవలకు గుర్తింపు ఇచ్చినట్లవుతుందని, ఆయన కేవలం పద్మశాలి సమాజానికే కాకుండా యావత్ తెలంగాణ ప్రజలకు నాయకుడని అన్నారు. బాపూజీ కుమార్తెకు ఎమ్మెల్సీ పదవి కల్పిస్తే ఆయన పవిత్రాత్మకు ఘనమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చలమల్ల నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి దూలం నగేష్, కౌన్సిలర్ నాగుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పొన్నం వెంకన్న, యలగందుల సుదర్శన్, చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి జీవనపల్లి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ యలగందుల సాయి, మిట్టకోలా యుగంధర్, బాల్నే క్రాంతి, పొట్టబత్తుల గోవర్ధన్, పులిపాటి వెంకటేశ్వర్లు, చేపూరి లక్ష్మణ్, యాన్నం ఉమేష్, రాపోలు ఉపేందర్, వోల్టాస్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండ్రియాల్‌లో 40 ఏళ్ల విద్యుత్ సమస్యకు పరిష్కారం..

**-ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక చొరవ**

**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం ఎండ్రియాల్ గ్రామంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామ శివారు నుంచి గ్రామంలోకి నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను మెరుగుపరిచారు. గ్రామంలో విద్యుత్ సమస్యను గత ప్రభుత్వాల హయాంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల ఈ సమస్యను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిశీలించి నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు, అవసరమైన విద్యుత్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించడంతో ఎండ్రియాల్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే స్పందించారని గ్రామస్తులు పేర్కొన్నారు.

# అధికారుల వేధింపులు ఆపాలి.. వీవోఏల ధర్నా




**హత్నూర, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**

అధికారుల వేధింపులను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో వీవోఏలు హత్నూర మండల సమైక్య కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు సేవలు అందిస్తున్న వీవోఏలు ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వీవోఏలపై జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. వీవోఏల వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాల అమలులో వీవోఏల పాత్రను గుర్తించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, పెద్ద సంఖ్యలో వీవోఏలు పాల్గొన్నారు.

# రైతుల కరెంట్ కోతల నిరసనకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మద్దతు

**పుల్కల్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ అందోల్**



రైతులకు విద్యుత్ కోతలు విధించడాన్ని నిరసిస్తూ పుల్కల్ మండల కేంద్రంలో చేపట్టిన ధర్నాకు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు నినాదాలు చేశారు. ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ 8వ దశ విస్తరణ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

**- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**- కేటీపీస్ సాధన సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశంలో కొత్వాల**

**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**




పాల్వంచలోని విద్యుత్ కర్మాగారం కేటీపీఎస్ 8వ దశ విస్తరణ ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు. కేటీపీఎస్ 8వ దశ విస్తరణసాధన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇంజనీర్స్ అసోసియేషన్ హాల్ లో సోమవారం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పాల్వంచకు చెందిన రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాలు, కార్మిక సంఘాలు, వర్తక సంఘం, కుల సంఘాలవారితో జరిగిన అఖిలపక్ష సమావేశంలోకొత్వాల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, రేణుక చౌదరి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి కేటీపీఎస్ విస్తరణకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ నేతలు జమ్ముల సీతారాం రెడ్డి మంగీలాల్, సమీర్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 16వ వార్డులో ఘనంగా 9వ పోషణ మాసం కార్యక్రమం

**అందోల్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ ప్రతినిధి):**



ఐసీడీఎస్ జోగిపేట ఆధ్వర్యంలో 9వ పోషణ మాసం కార్యక్రమాన్ని జోగిపేట 16వ వార్డులోని స్థానిక అవుసలి సంఘం భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. పోషకాహారం తీసుకోవడం, పరిశుభ్రత పాటించడం ద్వారా తల్లి, శిశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. కార్యక్రమానికి అందోల్--జోగిపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), 16వ వార్డు కౌన్సిలర్ శ్రీ పట్లోల శ్రీనివాస్, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి లలితకుమారి, ఐసీడీఎస్ సీడీపీఓ మధులత, మెప్మా టీఎంసీ బిక్షపతి గౌడ్‌తో పాటు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకున్న గవర్నర్ ప్రెస్ సెక్రటరీ దశరథం



**మెదక్, అక్టోబర్ 7 (సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయాన్ని గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆలయానికి చేరుకున్న గవర్నర్ ప్రెస్ సెక్రటరీ దశరథానికి ఆలయ ఈఓ మరం వీరేశం, దేవస్థానం సిబ్బంది, ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏడుపాయల వనదుర్గామాత ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాశస్త్యం, పూజా కార్యక్రమాల వివరాలను దశరథానికి వివరించారు. అనంతరం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి, అమ్మవారిని దర్శించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రామచందర్ రాజు, ఏపీఆర్ఓ బాబు రావు, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**



టేకులపల్లి జూనియర్ కళాశాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారి చదువు, విద్యా సౌకర్యాలు మరియు కళాశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు....

## జెస్సు అనిల్ కుమార్ న్యాయవాది కి కాలనీవాసులు ఘనంగా సన్మానం

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):



నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలలో గెలుపొంది రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియామకమైన ఆర్మూర్ వాస్తవ్యులు, ప్రముఖ న్యాయవాది జెస్సు అనిల్ కుమార్ ను శ్రీరామ కాలనీ, విద్యానగర్ కాలనీ, ఆర్టిసి కాలనీ, శ్రీనివాస కాలనీ, సందీశ్వర్ కాలనీ మరియు శ్రీరాం నగర్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించడమైనదికాలనీవాసులు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు సేవా కార్యక్రమాలు విస్తృతపరచాలని, రక్తము అవసరమైన వారికి, అత్యవసర సమయంలో సకాలంలో అందించి సహకరించాలని, రెడ్ క్రాస్ సొసైటీ సేవలను గ్రామీణ ప్రాంతాలలో సైతం తమ సేవలను అందించాలని అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియామకమైన జెస్సు అనిల్ కుమార్ తమ సేవలను ప్రజలకు అందించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పెద్దోళ్ల గంగారెడ్డి, జక్కుల శ్రీధర్, కాలనీవాసులు క్యాతం బాపురెడ్డి, బెన్నాజి రాజేశ్వర్, గంగా నరసయ్య, సుంకరి రవి, దాకూరి ప్రవీణ్, దాచేపల్లి సంతోష్, వరలక్ష్మి శంకర్, రఘురాం, రాజు, దొండి ప్రవీణ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం..

-మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):

జిల్లాలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మాతా--శిశు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు శాఖ సాధించిన ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షల్లో 88 శాతం ప్రగతితో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం అభినందనీయమన్నారు. రక్తపోటు నియంత్రణలో 54 శాతం, మధుమేహ నియంత్రణలో 58 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు. ఈ-సంజీవని ద్వారా ఆగస్టులో 36,916 టెలి వైద్య సంప్రదింపులు నిర్వహించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం ప్రశంసనీయమన్నారు.జిల్లాలో సి-సెక్షన్ ప్రసవాల శాతం 67.5 శాతంగా ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52.7 శాతం, ప్రైవేటు




ఆసుపత్రుల్లో 87 శాతం సి-సెక్షన్లు జరుగుతున్న నేపథ్యంలో అనవసర శస్త్రచికిత్సలను నివారించేందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పనిసరిగా సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రాథమిక సి-సెక్షన్ కేసులకు పార్టోగ్రామ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన సందర్భాల్లో రెండో వైద్య అభిప్రాయం తీసుకోవాలని సూచించారు.గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో గుర్తించిన 4,213 మంది అధిక ప్రమాద గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పెద్దకొడప్గల్, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో వెనుకబడిన ఆరోగ్య సూచికలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా టీకా పొందని 5,451 మంది బాలికలకు పాఠశాలల వారీగా కార్యాచరణ రూపొందించి టీకాలు అందించాలని సూచించారు.డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీరాజ్, పురపాలక శాఖలతో సమన్వయం చేసుకుని విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్, కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్, బాన్సువాడ సూపరింటెండెంట్ శ్రీనివాస్, టీడబ్ల్యూఓ వెంకటేశ్వర్లు, వైద్యులు, అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ జట్టుకు ఎంపిక అయినా నిఖిల్

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):




స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్ జి ఎఫ్ ) ఆధ్వర్యంలో ఉమ్మడి కామారెడ్డి-నిజామాబాద్ జిల్లాల అండర్-17 బాలుర ఫుట్బాల్ ఎంపిక పోటీలు ఆదివారం 4వ తేదీన కామారెడ్డిలో నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ ఎంపిక పోటీల్లో పాల్గొని తమ ఫుట్బాల్ నైపుణ్యాలను, క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ ఎంపికల్లో సెయింట్ పాల్స్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థి బి. నిఖిల్, ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలుర రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ జట్టుకు ఎంపిక పోటీలకు ఎంపికయ్యాడు. నిఖిల్ ఇకపై హైదరాబా ద్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ ఎంపిక పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నాడు. నిఖిల్ సాధించిన ఈ విజయంపై సెయింట్ పాల్స్ హైస్కూల్ యాజమాన్యం, కరస్పాండెంట్ ఎనోక్ పాల్, ప్రిన్సిపాల్, సిసిలియా ఏంజెల్ పాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి ఎంపికల్లో కూడా నిఖిల్ ఉత్తమ ప్రతిభ కనబరచాలని, తన అంకితభావం మరియు క్రీడాస్ఫూర్తితో పాఠశాలకు, తల్లిదండ్రులకు మరింత గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. అభినందనలు నిఖిల్, రాష్ట్రస్థాయి ఎంపికల్లో విజయాన్ని సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎనోక్ పాల్, ప్రిన్సిపల్ సుసిలియా ఏంజెల్ పాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రెవెన్యూ మంత్రి చిత్రపటాలకు పూలాభిషేకం చేసిన గాంధీపథం శ్రేణులు

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):

సెక్షన్ 22-ఏ రద్దు సాహసోపేత నిర్ణయమని, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటాలకు పూలాభిషేకం చేయమని అంతర్జాతీయ గాంధీ పదం అధ్యక్షులు డాక్టర్ బూశిరెడ్డి శంకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు, వారి చిత్రపటాలకు పూలాభిషేకం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 22-ఏ రద్దు విషయంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ భద్రాచలం పట్టణంలోని బి యస్ ఆర్ గార్డెన్స్ హాల్ నందు వారి చిత్రపటాలకు పూలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అంతర్జాతీయ గాంధీ పదం అధ్యక్షులు డాక్టర్ భూశిరెడ్డి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.సెక్షన్ 22-ఏ కారణంగా భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు మరియు ఇతర వ్యవహారాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా




భూమిపై హక్కులు ఉన్నప్పటికీ వివిధ కారణాల వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సెక్షన్ 22-ఏ రద్దు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, ఈ నిర్ణయం వల్ల అర్హత కలిగిన భూముల విషయంలో ప్రజలకు మరింత స్పష్టత, పారదర్శకత మరియు సౌలభ్యం కలిగే అవకాశం ఉందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు రైతులకూ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి గాంధీపథం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం ముఖ్యమంత్రి మరియు రెవెన్యూ శాఖ మంత్రి చిత్రపటాలకు పూలాభిషేకం చేసి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గాంధీ పథం భద్రాచలం మండల అధ్యక్షులు గంజి సంపత్, సుమంత్, రాజు, తిరుపతిరావు, వినోద్, శివ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై అశ్వరావుపేట పోలీసుల మెరుపు దాడి ...

-పేకాట స్థావరంపై అశ్వరావుపేట పోలీసులు సాయంత్రం నాలుగు గంటల సమయంలో దాడి చేశారు. ఎస్ఐ టీ యయాతీ రాజు కథనం ప్రకారం..

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):




అశ్వారావుపేట మండలంలోని నారం వారి గూడెం కాలనీ గ్రామ శివారులో చెరువు దగ్గర గల ఖాళీ స్థలంలో పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి 6 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి 52 పేక ముక్కలు, రూ.8100 నగదు , 4 మోటార్ సైకిల్ లు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# టీడబ్ల్యూయూ-ఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమి తరపున రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రచారం

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):

పరకాల ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడబ్ల్యూయూ--ఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమి అభ్యర్థుల తరఫున పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. రీజియన్ క్లాస్ సీరియల్ నెంబర్ 6, స్టేట్ క్లాస్ సీరియల్ నెంబర్ 3 బాణం గుర్తుపై ఓటు వేసి ఐక్య కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆర్టీసీ కార్మికులను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న ఐక్య కూటమి అభ్యర్థులకు ప్రతి ఒక్క కార్మికుడు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా పనిచేస్తోందని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు ఆర్టీసీ కార్మికుల ఎన్నికలను అడ్డుకుని, వారి సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు ప్రజాస్వామ్య హక్కులు కల్పిస్తూ, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతోందని అన్నారు.ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా నిలిచి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా, టీడబ్ల్యూయూ--ఎస్‌డబ్ల్యూఎఫ్ ఐక్య కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో పరకాల ఆర్టీసీ డిపోను మరింత అభివృద్ధి చేసి, కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తాం :అధా ర్ పార్టీ..డా.. ఈడా శేషగిరి రావు

- తెలంగాణ రాష్ట్ర ప్రజా గొంతుక ఆధార్ పార్టీ
- ప్రజా సేవకు బలమైన వేదిక
- రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తాం
- ఆధార్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమావేశంలో డా. ఈడా శేషగిరిరావు

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):
భద్రాచలం :తెలంగాణ రాష్ట్ర ప్రజా గొంతుకగా, 2028 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఆధార్ పార్టీ జెండా ఎగరడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా .ఈడా శేషగిరిరావు అన్నారు. మంగళవారం భద్రాచలం లోని గిరిజన అభ్యుదయ భవనంలో కల్లూరిరాణి అధ్యక్షతన జరిగిన ఆధార్ పార్టీ కార్యకర్తల సమావేశం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాన పార్టీలన్నీటికి సరైన ప్రత్యామ్నాయం ఆధార్ పార్టీయేనని ఆయన అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని శేషగిరిరావు అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ తదితర అట్టడుగు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కేటాయించే బడ్జెట్ నిధులు పూర్తిస్థాయిలో ఆయా వర్గాల సంక్షేమానికే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోని వాటి పరిష్కారం కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో బలమైన శక్తి గా ఆధార్ పార్టీని తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2028జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో ఆధార్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన అన్నారు. త్వరలో జరగబోయే పట్టభద్రల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆధార్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబోజి బుదయ్య,రాష్ట్ర ఎస్ టీ సెల్ అధ్యక్షులు అల్లెం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్ సి సెల్



అధ్యక్షులు బండ రాజారామ్, రాష్ట్ర చేరికల కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోడేటి దుర్గాప్రసాద్ గౌడ్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కంటే కేశవ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తయ్య దొర, ఎస్ సి సెల్ అధ్యక్షులు అక్కులయ్య, మహిళా అధ్యక్షురాలు సుహాసిని, సెక్రటరీ నరేష్, కొత్తగూడెం ఇంచార్జి ప్రేమ్ దయాళ్, అశ్వారావుపేట ఇంచార్జి కరిష్మా, వర్ధన్నపేట ఇంచార్జి దేవేందర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు, ఇల్లందు ఇంచార్జీ అల్లెం రామ,ఆదార్ పార్టీ నాయకులు తల్లాడ వెంకన్న, అంబోజు రవి, కొప్పుల సునీల్, శ్రీరామ్, వాసు, రహీం పాషా, పృథివి , విష్ణు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ దేవి ప్రసన్న కు విన్నపం

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల ఎస్సీ హోదా తొలగించి అన్యాయం చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని అన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తోట దేవి ప్రసన్న ను కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం కలిసి వివరించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల ఎస్సి హోదా తొలగించి (నాన్ ట్రైబ్స్) గిరిజనేతరులుగా అభియోగం మోపి అభివృద్ధి పరంగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరిగి అమలు చేసే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దేవి ప్రసన్న ను కోరారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శనగ వెంకటేశ్వర్లు,చీకటి కార్తీక్, పాలు, దార చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగ సందర్భంగా ఊరికి వెళ్లేవారు తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలి : పోలీస్ కమిషనర్ వెల్లడి సిపి సాయి చైతన్య

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):
దసర పండుగ సెలవులకు వెళ్లే వారు ఈ దిగువ తెలియజేసిన నిబంధనలు తూ.చ తప్పక పాటించవలెను(1) ఉదయం వేళ రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు పూల మొక్కలు, హర్ ఏక్ మాల్ వస్తువు లను విక్రయించే వారి పై " నిఘా" పెట్టండి(2) రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి(3) శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు ఉదయం వేళ వెత కటం, రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది.(4) ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి.(5) వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటి కి వచ్చేలా ప్రణాళిక వేసుకొండి(6) పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిది.(7) ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు అపరిచితులు సమా చారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలనీ చెప్పండి.(8) విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీ దైన వస్తువులు ఇంటి లో ఉంచ కపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిది.(9) కాలనీల వారిగా " గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి.(10) తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండి.(11) పోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి.(12) ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీదగ్గర ఉంచుకోగలరు.(13) మీరు బయటకు వెళ్తున్న సంగతి వెంటనే సోషల్ మీడియాలో పోస్ట్



చేయవద్దు. ప్రయాణం పూర్తయ్యక , ఇంటికి వచ్చిన తరువాత మాత్రమే ఫోటోలు, సమాచారం షేర్ చేసుకోండి.(14) విధ్యుత్, గ్యాస్ లైన్, ఫ్రిజ్ మొ॥ వాటిని సరిగ్గా ఆఫ్ చేయండి. (15) ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునేవారు మీ సమీప పోలీస్ స్టేషన్లను సంప్రదించండి. లేదా డయల్ 112 ను సద్వినియోగం చేసుకోండి.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):
దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు మంగళవారం సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, గ్రామ





పెద్దలు ఆరుగురు లబ్ధిదారులకు రూ. 2,02.000/- రెండు లక్షల రెండు వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, గ్రామ పెద్దలు అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పగడాల రాంబాబు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజలు అవసరమైన సందర్భాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ కార్యదర్శి కొల్లు దుర్గారావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, చిన్నశెట్టి గోపి, ముక్తేశ్వరరావు, గట్ల సర్వేశ్వరరావు, కుప్పాల రాంబాబు, దారా సత్యనారాయణ, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుడి కుటుంబానికి అండగా నిలిచిన 'మణికంఠ పూసల సంఘం'నిత్యవసర సరుకులు పంపిణీ

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):
అనాథలైన ఆ ఇద్దరు పిల్లలు, దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ తల్లి దీనగాథ చూసి.. మణికంఠ పూసల సంఘం మానవత్వాన్ని చాటుకుంది. జవహర్‌నగర్ చంద్రపురి డివిజన్ పరిధిలోని వికలాంగుల కాలనీలో నివాసముంటున్న దివ్యాంగుడు రాజు అనారోగ్యంతో ఏడాది క్రితం మృతి చెందాడు. ఆయన భార్య సుమలత తన ఇద్దరు పిల్లలను పోషించుకోవడానికి పడుతున్న ఇబ్బందులు, గత రెండు నెలలుగా ఆ కుటుంబం ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితి స్థానికంగా కలచివేసింది.ఈ విషయం తెలుసుకున్న వికలాంగుల హక్కుల రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మెరుగు శివకృష్ణ వెంటనే స్పందించారు. సుమలత కుటుంబ పరిస్థితిని జవహర్‌నగర్ మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజు దృష్టికి తీసుకెళ్లారు. శివకృష్ణ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన మధ్యబోయిన రాజు, ఆ కుటుంబానికి తక్షణ సాయంగా వారం రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం బస్తాను అందజేసేందుకు ముందుకు వచ్చారు.ఈ నేపథ్యంలో మంగళవారం వికలాంగుల కాలనీలోని సుమలత నివాసానికి వెళ్లిన ప్రతినిధులు, ఆమెకు బియ్యం బస్తాతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ.. తాను అడిగిన వెంటనే మానవత్వంతో స్పందించి, సుమలత కుటుంబానికి వారం రోజులకు సరిపడా సరుకులు ఇప్పించినందుకు మణికంఠ పూసల సంఘం అధ్యక్షులు మధ్యబోయిన రాజుకు, వారి కుటుంబ సభ్యులకు వికలాంగులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి స్ఫూర్తినిస్తాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ పత్రికా విలేకరులు చింతల విజయ్,రఘు, వికలాంగుల సంఘం నాయకుడు నాగరాజు, మహిళా నాయకురాలు సుగుణక్క తదితరులు పాల్గొని బాధితురాలికి ధైర్యం చెప్పారు.

# వడ్డెర ఓబన్న వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):
జవహర్ నగర్ డివిజన్ పరిధిలోని చెన్నాపురంలో వడ్డెర ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ మేయర్,



జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, చంద్రపురి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను, వడ్డెర కులస్తుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, వడ్డెర వెంకటేష్, డి ఎస్ ఎస్ వెంకటేష్, గజ్వెల్ శంకర్, వీర్ల భుజంగం, విజయరాయ్, మల్లేశం, రాము, రాజు యాదవ్, బిట్టుతో పాటు వడ్డెర కుల నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం..

(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):
కామారెడ్డి రైల్వే స్టేషన్ ఫుట్‌పాత్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని గుర్తించిన అధికారులు/బీసీ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రిలోని పీఎంఈ ( పి.ఎం.ఈ.) గదిలో భద్రపరిచారు.మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికానున్నాయి.
6

## కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సి.ఐ. ఆశ్రఫున్నిసా బేగం

# మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం



**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**
ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం లో మిగిలిపోయిన 8 మద్యం షాపుల కేటాయింపునకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసినట్లు కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ. ఆశ్రఫున్నిసా బేగం తెలిపారు. అక్టోబర్ నుంచి ప్రారంభమయ్యే కొత్త లీజు సంవత్సరానికి గానూ ఇప్పటికే పలు షాపులను ప్రభుత్వం రెన్యువల్ చేయగా మిగిలిన షాపుల కేటాయింపు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు ఈ నోటిఫికేషన్ పరిధిలోకి విజయవాడ సర్కిల్‌తో పాటు ఇబ్రహీంపట్నం జి.కొండూరు మండలాలు అలాగే కంచికచర్ల ఎక్సైజ్ పరిధిలోని మద్యం షాపులు వస్తాయని పేర్కొన్నారు ఆసక్తి కలిగిన అభ్యర్థులు 3 లక్షల దరఖాస్తు రుసుము చెల్లించి అక్టోబర్ 6వ తేదీ అర్ధరాత్రి వరకు ఆన్‌లైన్ లేదా నిర్దేశిత విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 8వ తేదీన పారదర్శకంగా లాటరీ (లక్కీ డిప్) ప్రక్రియ నిర్వహించి షాపుల కేటాయింపు చేపడతామని స్పష్టం చేశారు అర్హత ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులు కోరారు

# ఆటో సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి..



**-ప్రభుత్వం ఇచ్చిన విందును వ్యతిరేకించిన ఆటో యూనియన్ల జేఏసీ**

**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం వెంటనే ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ డిమాండ్ చేశారు. ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుండా ఆటో యూనియన్లకు ప్రభుత్వం విందు ఏర్పాటు చేయడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు."ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తే కృతజ్ఞతగా ఆటో డ్రైవర్లంతా డబ్బులు పోగుచేసుకుని ప్రభుత్వ పెద్దలకే విందు ఏర్పాటు చేస్తాం. బోర్డు లేని విందులు మాకెందుకు" అని మంద రవికుమార్ ప్రశ్నించారు.ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఉమర్ఖాన్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం, సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం త్వరలో హైదరాబాద్‌లో భారీ స్థాయిలో సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సతీష్ విశ్వకర్మ, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఎండి జఫీర్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.డి. యూనూస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. సురేందర్, జిల్లా నాయకులు వి. అంజన్న, ఎండి రహీం, హంజ, ఎం. శ్యామ్, కె. రాములు, కృష్ణ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ రావు, వి. రాం, సంజయ్ చారి, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి షఫీద్దీన్ తదితరులతో పాటు సుమారు 100 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ జల్లారం బ్రాంచ్‌లో కస్టమర్లకు ఇబ్బందులు

**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**
సైబర్ క్రైమ్ వల్ల హోల్డ్ లో పడిన డబ్బుల గురించి అడగడానికి వెళితే కస్టమర్లపై విరుచుకుపడతాడు సమాధానం చెప్పాల్సింది పోయి బెదిరింపులు
ఇంటికి వచ్చి ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాలంటున్న అకౌంటెంట్ - కారణాలు అడిగితే బెదిరింపుల ఆరోపణలు అడ్డగోలు ఛార్జీలపై వివరణ ఇవ్వాలని కస్టమర్ల డిమాండ్ - మహిళలకు కనీసం టాయిలెట్ సౌకర్యం కూడా కరువు. సింగరేణి హాస్టల్ వాళ్లకి ఉన్న టాయిలెట్లను చూపిస్తూ కాలం గడుపుతున్నారు అవి ఎప్పుడు చూసినా తాళం వేసి కనిపిస్తుంది. ఎనిమిదవ కాలనీ ఎస్‌బీఐ జల్లారం బ్రాంచ్‌లో కస్టమర్లు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఖాతా లావాదేవీలు, ఛార్జీలు, ఖాతా కొనసాగింపు తదితర విషయాల్లో కస్టమర్లకు సరైన వివరణ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు.

**ఇంటికి వచ్చి ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలా**

బ్రాంచ్‌లోని అకౌంటెంట్ తమ ఇంటికి వచ్చి ఫోటో తీసి అప్‌లోడ్ చేయాలని, లేదంటే బ్యాంకు ఖాతా క్లోజ్ అవుతుందని చెబుతున్నారని కొంతమంది కస్టమర్లు ఆరోపిస్తున్నారు.అయితే ఈ ప్రక్రియ ఎందుకు అవసరం ఏ నిబంధన ప్రకారం చేస్తున్నారు ఫోటో ఎక్కడ, ఎందుకు అప్‌లోడ్ చేస్తున్నారు ఖాతా క్లోజ్ చేసే పరిస్థితి ఎందుకు వస్తుంది వంటి ప్రశ్నలకు స్పష్టమైన వివరణ ఇవ్వడం లేదని వారు అంటున్నారు. బ్యాంకు ఖాతాదారులమైన మాకు నిబంధనలు వివరించకుండా భయపెట్టడం ఎందుకు" అని కస్టమర్లు ప్రశ్నిస్తున్నారు.పది సంవత్సరాలుగా ఖాతా కొనసాగుతున్నా... సమస్య వస్తే పరిష్కరించాలి కానీ అడిగిన వారిని బెదిరింపులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం ఛార్జీలపై సమాధానం ఏదిపలువురు ఖాతాదారులు తమ కరెంట్ అకౌంట్లను సుమారు పది సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్నామని, ఈ కాలంలో వివిధ రకాల బ్యాంకు ఛార్జీలు భరిస్తున్నామని చెబుతున్నారు.అయితే ఖాతాలో ఏ ఛార్జీ ఎందుకు పడుతోంది ఏ సేవకు ఎంత మొత్తం వసూలు చేస్తున్నారు అనే విషయాలపై వివరణ కోరితే సరైన సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని



ఆరోపిస్తున్నారు.ఎస్‌బీఐ అకౌంటెంట్ దురుసు ప్రవర్తనపై కస్టమర్ల ఆగ్రహం సైబర్ క్రైమ్ కారణంగా ఖాతాల్లో హోల్డ్ పడిన కస్టమర్లను బెదిరిస్తున్నారన్న ఆరోపణలు -- సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించి వాస్తవాలు వెలుగులోకి తేవాలని డిమాండ్ సైబర్ క్రైమ్ కేసుల నేపథ్యంలో బ్యాంకు ఖాతాల్లో నగదు హోల్డ్‌లో పడిన కస్టమర్ల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కలిగిన బ్యాంకు అధికారులు, వారికి భరోసా కల్పించాల్సింది పోయి దురుసుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు 8వ కాలనీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.
అకౌంటెంట్ పై పలువురు కస్టమర్లు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. తమ ఖాతాల్లో సైబర్ క్రైమ్‌కు సంబంధించిన కారణాలతో నగదు హోల్డ్‌లో పడిందని, ఆ సమస్యకు పరిష్కారం చూపాలని బ్యాంకును ఆశ్రయించిన తమతో అధికారి సామరస్యంగా మాట్లాడకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు.బ్యాంకు కస్టమర్లు సమస్యను వివరించేందుకు వెళ్లిన సమయంలో నువ్వు ఏమీ మాట్లాడకు అంటూ "రౌడీయిజం చేస్తున్నారా" అంటూ బెదిరించే విధంగా మాట్లాడుతున్నారని పలువురు ఆరోపించడం కలకలం రేపుతోంది. సమస్యతో ఇప్పటికే ఆందోళనలో ఉన్న కస్టమర్లకు అధికారుల నుంచి సహకారం, సరైన సమాచారం అందాల్సి ఉండగా, వారిని మరింత భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి ఈ వ్యవహారంపై వస్తున్న ఆరోపణలు నిజమా కాదా అన్నది తేల్చేందుకు సంబంధిత రోజుల్లో బ్యాంకులోని సీసీ కెమెరా ఫుటేజీని ఉన్నతాధికారులు పరిశీలించాలని కస్టమర్లు డిమాండ్ చేస్తున్నారు. బ్యాంకులో సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో కస్టమర్లతో అధికారి ఎలా మాట్లాడారు బెదిరింపులు లేదా దురుసు ప్రవర్తన జరిగిందా కస్టమర్ల పట్ల అనుచితంగా వ్యవహరించారా వంటి అంశాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపితే వాస్తవాలు స్పష్టమవుతాయని వారు పేర్కొంటున్నారు.




సైబర్ క్రైమ్ హోల్డ్ అంటే కస్టమర్లను నిందించడమేనా సైబర్ క్రైమ్ అనుమానాల కారణంగా ఖాతాల్లో నగదు హోల్డ్‌లో పడిన కస్టమర్లకు బ్యాంకు నుంచి సరైన మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరం ఉంది. హోల్డ్‌కు కారణం ఏమిటి, ఏ విభాగాన్ని సంప్రదించాలి, అవసరమైన పత్రాలు ఏమిటి, సమస్య పరిష్కారానికి అనుసరించాల్సిన ప్రక్రియ ఏమిటి అనే విషయాలను స్పష్టంగా వివరించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని కస్టమర్లు అంటున్నారు."మా డబ్బు హోల్డ్‌లో పడింది. సమస్యను పరిష్కరించమని అడిగితే మమ్మల్ని ఎందుకు బెదిరించాలి" అంటూ బాధిత కస్టమర్లు ప్రశ్నిస్తున్నారు.ఉన్నతాధికారులు స్పందించాలి ఈ వ్యవహారంపై ఎస్‌బీఐ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత ఫిర్యాదులను పరిశీలించాలని కస్టమర్లు కోరుతున్నారు. బ్యాంకు ప్రాంగణంలో జరిగిన సంఘటనలకు సంబంధించిన సీసీ కెమెరా రికార్డులను భద్రపరిచి, అవసరమైతే స్వతంత్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.కస్టమర్లతో గౌరవంగా వ్యవహరించడం, వారి సమస్యలను వినడం, చట్టపరమైన ప్రక్రియను వివరించడం బ్యాంకు అధికారుల బాధ్యత అని, సమస్య పరిష్కారం కోసం వచ్చిన వారిని బెదిరించడం లేదా భయభ్రాంతులకు గురిచేయడం ఏ పరిస్థితుల్లోనూ సమర్థనీయం కాదని కస్టమర్లు పేర్కొంటున్నారు.ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను అధికారికంగా వెల్లడించాలని కస్టమర్లు కోరుతున్నారు. ఆర్ బి ఓ ట్రాన్స్ఫర్ అయి ఆరు నెలలు గడుస్తున్నా అదే ఫోన్ నెంబరు ఉంచారు ఏవో నంబరు పూర్తిగా రాయకుండా ఉంచారు కంప్లైంట్ ఎలా ఇస్తారు

# హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్‌కు నూతన సారథ్యం

**- అధ్యక్షులుగా గౌరు రాజిరెడ్డి**
**- ప్రధాన కార్యదర్శిగా ఎండి అబ్దుల్లా కరీం**

**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**
హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండి అబ్దుల్లా కరీం బాధ్యతలు స్వీకరించారు.డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ -- ఎం జి ఎఫ్ గవర్నర్ , వాకర్స్ ఇంటర్నేషనల్ -303 ఇన్స్టలేషన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరిగింది.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు సంఘ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.పబ్లిక్ గార్డెన్‌లో ప్రతిరోజూ వాకింగ్ చేసే సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.నడకతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వాకర్స్ సభ్యుల మధ్య ఐక్యత, స్నేహభావం మరింత బలోపేతం చేసేలా కార్యక్రమాలు చేపడతామన్నారు.ఆరోగ్యకరమైన జీవనశైలికి నడకను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.యువతతో పాటు అన్ని వయసుల వారు ప్రతిరోజూ నడకకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ వాకర్స్ అసోసియేషన్ ముందుండాలని నూతన కమిటీ సంకల్పించింది.పబ్లిక్ గార్డెన్‌ను ఆరోగ్య చైతన్యానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.నూతన కమిటీకి పలువురు వాకర్స్ సభ్యులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.సంఘాన్ని మరింత బలోపేతం



చేసేందుకు సభ్యులందరి సహకారం అవసరమని నూతన అధ్యక్షుడు గౌరు రాజిరెడ్డి అన్నారు.ప్రతి సభ్యుడి ఆరోగ్యం, ఆనందం, ఆత్మీయతే తమ కమిటీ ప్రధాన లక్ష్యమని ప్రధాన కార్యదర్శి ఎండి అబ్దుల్లా కరీం పేర్కొన్నారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, వాకర్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నూతన కమిటీ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ మరింత అభివృద్ధి సాధించాలని సభ్యులు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ టవర్స్ భూమి పూజ కార్యక్రమం

**- ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శ్రీధర్ బాబు**

**(సందేశం టైమ్స్ మెదక్ ప్రతినిధి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం డివిజన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ టవర్స్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ హనుమంత్ రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారుతో కలిసి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి గారు పాల్గొన్నారు. ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలని ఆకాంక్షిస్తున్నాము.

